కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 02 జనవరి 2024 8 పేజీలు

## మంత్రి శ్రీధర్ బాబుకు నూతన సంవత్సర
# శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే


సూర్య కరీంనగర్ ప్రతినిధి

# క్రీడాకారులకు అందని ద్రాక్షగా
# మిని స్టేడియం







2 లో..

- గత కాంగ్రెస్ హయాంలో పనులు ప్రారంభం, ఇప్పటికైనా పూర్తయ్యేనా.!
- అసంపూర్తి నిర్మాణం, పట్టించుకోని అధికారగణం
- రెండు కోట్ల నిధులు వృధా అయ్యేనా..?
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా "మినీ స్టేడియం"

సూర్య,రాయికల్

## కరీంనగర్ జిల్లాను
# పరిశుభ్రంగా అందమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం

**–నూతన సంవత్సరం సందర్భంగా ప్రతిన పూనుదాం**

**–ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం – కరెంటును అదా చేద్దాం**

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నూతన సంవత్సరం సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, కరెంటును ఆధా చేస్తామని, ఆహారం వృధా కాకుండా చూద్దామని మూడింటిపై ప్రతిన పూనుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు, జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం2024 సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియం, సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలు కలెక్టర్ కు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మనం మూడింటిపై ప్రతిన పూనుదామని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతోపాటు, సింగిల్ యూస్ (మిగతా 2లో)



## తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను
# నిర్వీర్యం చేసిన కేసీఆర్

**- పుట్టిన ఊరికి రుణపడి ఉన్నా**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వడంతో తన ప్రజారాజకీయ జీవితం బతికే పల్లి నుండి ప్రారంభించానని, పుట్టిన ఊరుకు రుణ పడి ఉన్నానన్నారు పట్టబద్రుల ఎమ్మెల్సీ టీజీవన్ రెడ్డి. పెగడ పెల్లి మండలం బతికేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాష, సర్పంచ్ తాటి పర్తి శోభ, స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి బాధ్యత లక్ష్మణ్ కుమార్ పై ఉందనీ, బతికేపల్లి మండలంగా ఏర్పడే అర్హత ఉందనీ గతంలో మండలంగా ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. పెగడపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉందని, మన నీళ్లు, నిధులు, నియామకాలు, స్థానికత ఆధారంగా తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రెండు సార్లు అధికారం అప్పగిస్తే ఉద్యమ లక్ష్యాలు నిర్వీర్యం (మిగతా 2లో)

# క్రీడాకారులకు అందని ద్రాక్షగా మినీ స్టేడియం

**సూర్య,రాయికల్**

మానవ సమాజానికి చదువు ఎంత ముఖ్యమో, మానవ శరీర నిర్మాణానికి క్రీడ కూడా అంతే ముఖ్యం.మనిషి శరీర దారుడ్యానికి,మనిషి మేధా సంపత్తికి మంచి ఉత్ప్రే రకంగా పనిచేసేది క్రీడ. అలాంటి క్రీడా నేడు రాయికల్ మండల యువకులకు అందని ద్రాక్షగా మిగిలిపోతుంది.రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న, గ్రామీణ క్రీడ కారులకు మాత్రం ప్రోత్సాహం కల్పించే నాధుడే కరువయ్యారు.దశాబ్ద కాలం నుండి మినీ స్టేడియం అసంపూర్తి నిర్మాణం తో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. ఆటలాడుకోవలసిన ప్రదేశంలో దాన్యం కొనుగోలు కొనసాగుతున్నాయి.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన మినీ స్టేడియం పనులు, మళ్లీ నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పూర్తిచేసేనా,మండల ప్రజలకు మినీ స్టేడియం అందుబాటులోకి వచ్చేనా అని క్రీడాకారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2014 లో రాయికల్ మండల గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం కు శంకుస్థాపన చేశారు అప్పటి రాష్ట్ర మంత్రి పొన్నాల లక్ష్మయ్య, అప్పటి ఎమ్మెల్యే ఎల్.రమణ.అంతేకాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా,రాష్ట్ర అప్పటి,ప్రస్తుత మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు తో కూడిన శిలాఫలకం సైతం మినీ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఇట్టి మినీ స్టేడియం నిర్మాణానికి రూ. రెండు కోట్ల 10 లక్షలు నిధులు కేటాయించారు.ఇట్టి పనులు కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు నాణ్యత లోపంతో పాటు,అసంపూర్తి నిర్మాణాలు చేసి,చేతులు దులుపుకోవడంతో మినీ స్టేడియం శిథిలావస్థకు చేరుకుంది.మండల స్థాయి క్రీడలు నిర్వహించాలంటే,పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తప్ప మరెక్కడ మైదానాలు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి.మినీ స్టేడియం మూగబోయి శిథిలావస్థకు చేరుకోవడంతో మండల క్రీడాకారులకు క్రీడలు అందరిని ద్రాక్షగా మారుతున్నాయి.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మినీ స్టేడియం**

దశాబ్ద కాలం పాటు పనులు పూర్తికాక మినీ స్టేడియం అసంపూర్తిగా పనులు జరిగి, భవనం శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుంది. అంతేకాకుండా మైదానం మొత్తం ఖాళీగా ఉండడంతో వరి ధాన్యం కొనుగోళ్లకు నిలయంగా మారింది.మినీ స్టేడియంలో ఇండోర్ గేమ్స్,రన్నింగ్ ట్రాక్,కబడ్డీ,వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం నామమాత్రంగా గదులు నిర్మించారు తప్ప,ఎలాంటి వసతులు,క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా నెలకొంది. నిత్యం పోకిరిలకు అడ్డాగా,జల్సా లకు నిలయంగా మందుబాబులకు సౌకర్యవంతంగా మినీ స్టేడియం తయారయింది.ప్రక్కనే జూనియర్ కళాశాల తరగతులు జరుగుతుండడం, దానిని అనుకోని మినీ స్టేడియం,శిథిలావస్థలో చేరుకోవడంతో పోకిరిల కు అడ్డాగా ఉండడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కోట్లు వెచ్చించి క్రీడాకారులకు వసతులు కల్పించాల్సిన జిల్లా క్రీడ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో మినీ స్టేడియం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వ ఎమ్మెల్సీ,మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి,ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించి క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా మినీ స్టేడియాన్ని పునరుద్ధరించి, అన్ని రకాల వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల క్రీడాకారులు కోరుతున్నారు.

**మినీ స్టేడియాన్ని వెలుగులోకి తీసుకు రావాలి.**

**చీటేటి ప్రతాప్ రెడ్డి (క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు)**



మినీ స్టేడియాన్ని వెలుగులోకి తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఉపయోగకరంగా మారుతుంది. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి,దాని అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నాం.

# కరీంనగర్ జిల్లాను పరిశుభ్రంగా అందమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం

***(మొదటి పేజి తరువాయి)***



ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్లో తగ్గించాలని, అలాగే కరెంటు ను అదా చేద్దామని ఇండ్లలలో, కార్యాలయాలలో, ఫ్యాన్స్, లైట్లు, ఏసీలు అవసరమైపోయిన తర్వాత మనమే వాటిని ఆఫ్ చేద్దాం, మనం తినే ఆహారం పరబ్రహ్మ స్వరూపమని, ఇలాంటి ఆహారాన్ని తినగలిగెంత మాత్రమే తిని మిగిలిన దానిని చాలా సులువుగా పడేయడం, వదిలిపెట్టడం చేస్తామని తెలిపారు. మనం తినే ఆహారాన్ని పడేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారం మరొకరి కడుపు నింపుతుందని,పంట పండించడంలో నెలలు, సంవత్సరాల కష్టం దాగుందని గుర్తించి మనం తినగలిగినంత ఆహారాన్ని మాత్రమే ప్లేట్ లో తీసుకోవాలని అన్నారు.ఇలాంటి జిల్లాను మన ఇంటిలా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత వహించాలని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న కలెక్టర్ కార్యాలయాలతో పాటు, ఆఫీస్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యజీవితంలో మనిషికి పొదుపు ప్రధానంగా ఉండాలని, కార్యాలయాల్లో మనం లేని సమయంలో అనవసరంగా విద్యుత్ ను వాడకుండా చూసుకోవాలని అమే తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్ ను వినియోగించకూడదని, ప్లాస్టిక్ దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు ప్రతినబునాలని పిలుపునిచ్చారు. 2024 నూతన సంవత్సరంలో ఈ మూడు మార్పులను మన నుండే మొదలు పెట్టి మరికొంత మందికి మనం ఆదర్శంగా నిలవాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని పేర్కోన్నారు.అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా అన్ని శాఖల అధికారులు కేక్ లు, పూల బొకేలు కాకుండా చదువుకునే పిల్లల కొరకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్ లు, చద్దర్ లను జిల్లా కలెక్టర్ కు అందజేయగా వీటిని ఓ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాల పిల్లలకు, వారికి అందజేయవలసిందిగా కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్ డి ఓ కె. మహేశ్వర్, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్ డి ఎం ఆంజనేయులు, సిపిఓ కొమరయ్య, డి ఏ ఓ శ్రీధర్, డిపిఆర్ఓ అబ్దుల్ కలీమ్, డి ఈ కొండయ్య, జిల్లా వైద్యాదికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిడబ్ల్యుఓ సరస్వతి, డి వై ఎస్ ఓ రాజు వీర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నిర్వీర్యం చేసిన కేసీఆర్

***(మొదటి పేజి తరువాయి)***

చేశారనీ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తో రాజకీయంగా నష్టం జరుగుతుంది అని తెలిసి కూడా, యువత బలిదానాలకు ముగింపు పలుకాలని తెలంగాణ ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అని కొనియాడారు. సంక్షేమ ఫలాలు పొందడం ప్రజల హక్కని ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారన్నారు. గత ప్రభుత్వ పాలన కు మించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఎన్నికల్లో చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తామని తెలిపారు. టికెట్ లేకుండా బస్సు ప్రయాణం చేస్తామని ఎవరు ఊహించలేదనీ, 48 గంటల్లో ఉచిత రవాణా సౌకర్యం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. బీ ఆర్ ఎస్ పాలనలో బీడీ కార్మికులు 2014 కు పూర్వం పీ ఎఫ్ ఉన్న వారికి మాత్రమే పెన్షన్ ఇచ్చారనీ తెలంగాణ ఏర్పాటు చేసిన తర్వాత పీ ఎఫ్ ఉన్న వారికి పెన్షన్ కోత పెట్టగా, రాజకీయాలకు అతీతంగా అర్హత పాతిపదికన ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయల పెన్షన్ అందిస్తామన్నారు.



ఇందిరమ్మ పాలనలో 1970 లో భూ సేకరణ చేసి, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని, మరో మారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలకు అర్హత రేషన్ కార్డు ఆధారమైన రేషన్ కార్డులు జారీ చేయాలనే కెసిఆర్ ఆలోచన చేయక పోవడం ఆశ్చర్యకరమని, ప్రజల్లో రేషన్ కార్డు ధరఖాస్తు పై అపోహలు రూపుమాపడానికి, రేషన్ కార్డు కోసం ప్రభుత్వం ప్రత్యేక ధరకాస్తు రూపొందించిందని తెలిపారు. ప్రాథమిక ఆస్పత్రి, పశువైద్యా శాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ సూచించారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కి సహకరించాలనీ బతికేపల్లి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.



## రజక సంఘం నూతన కార్యవర్గం

**సూర్య వీర్నపల్లి**

రజక సంఘం అధ్యక్షులుగా కొత్తకొండ నవీన్ వీర్నపల్లి గ్రామ రజక సంఘం నూతన అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొత్తకొండ నవీన్ ఉపాధ్యక్షులుగా పోతారం లింబాద్రి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రజక సంఘం సభ్యులు లోకుర్తి అంజయ్య, గొల్లపల్లి భూమయ్య, లోకుర్తి రమేష్ బాబు ,తిరుపతి, శ్రీనివాస్, నాగరాజ్, నవీన్, అంజయ్య, రాములు, లింబాద్రి, నరేష్, నగేష్ ,రాజం, సుమంత్,నరేష్ ,మహేష్, బాబు,చందు, నవీన్, ప్రవీణ్, శ్రీనివాస్, విజయ్, అంజయ్య, లింబాద్రి, బద్రి, బాబు, అనిల్, సుమన్, పాండు, బాబు, విజయ్, సుమంత్, నరేష్, ప్రశాంత్, శంకర, రాములు, రాజాం పాల్గొనడం జరిగింది.



## శ్రీకృష్ణ యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడిగా సతీష్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా మాదం సతీష్,ఉపాధ్యక్షులుగా అమ్ముల రాజేందర్,కోశాధికారిగా కాశవేని రాజేందర్, సలహాదారునిగా సింగనేని రామస్వామి,కార్యవర్గ సభ్యులుగా మాధవ్ కొమురయ్య,మహేష్,రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి, యాదవుల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడతం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మదం మల్లేష్ ,అమ్ముల మహేష్,బండి నాగరాజు,లచ్చన్న,మల్లయ్య,మహేష్ సిద్ధు,తిరుపతి, పొసమల్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదికి నూతన సంవత్సర తెలిపిన ఎస్సై ఆంజనేయులు

**సూర్య కోనరావుపేట**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని, ఆ దిశగా ముందుకు సాగుతామని అన్నారు. సంవత్సరం ఈ కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, పాడి,పంటలు,వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలన్నారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేసిన పలువురికి సన్మానం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన తోట చౌదరి, పాయికారి నరేష్ లకు సంఘ సభ్యులు సన్మానం చేశారు. సోమవారం కుల సంఘం సభ్యులు సమావేశమై భవన నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులతో పనులు చేపట్టి పూర్తి చేశారు. వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ఉన్నారు.

## చొప్పదండిలో పేకాటస్థావరం పై దాడి

**- 4గురి పై కేసు నమోదు**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలో పేకాటస్థావరం పై డిసెంబర్ 31రాత్రి పోలీస్ లు దాడి చేశారు. ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారులో ఉన్న ఒక టెంట్ హౌస్ లో జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో చొప్పదండికి చెందిన గుర్రం రవీందర్ రెడ్డి, గుర్రం రాజశేఖర్ రెడ్డి, అనుమల్ల జగదీశ్, జక్కని శేఖర్ మూడు ముక్కల పేకాట ఆడుతూ పట్టుబడ్డారని, వీరి వద్ద 16400 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వివరించారు.

# ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి స్వర్ణ అక్షింతల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఇటీవల అయోధ్య శ్రీరాముడి అక్షింతలు హుజురాబాద్ పట్టణానికి రాగా వాటిని మేళ తాళాలతో భజనలు చేస్తూ ఊరేగింపుగా రామాలయంలో ఉంచారు. వాటిని పట్టణంలోని వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు, వి.హెచ్.పి నాయకులు, భక్తులు ఇంటింటికి వెళ్లి అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున శ్రీరాముడి విగ్రహం ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా



అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం జనవరి ఒకటి నుండి 15వ తేదీ వరకు ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రామ భక్తులు అయోధ్య అక్షింతలు మీ ఇంటికి తీసుకొస్తున్న సందర్భంగా మంగళహారతితో ముందుగా కొన్ని అక్షింతలు ఉంచుకోవాలని, ఇచ్చిన అక్షింతలను శుభకార్యాలకు వాడుకోవాలని, 500 సంవత్సరాల కళ నెరవేరిన సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలకు పైగా వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార్యవాహక్ రాజశేఖర్, జిల్లా సహసేవ ప్రముఖ్ గుంటి శ్రీనివాస్, తూర్పాటి రాజు, మంచికట్ల సదానందం, మాడ సందీప్, బూర్ల సతీష్, గుండెటి భార్గవ్, రఘుపతి, మౌటం దేవరాజ్, తుర్పాటి భూపతి రాజ్, తూర్పాటి రాజశేఖర్, మోతే మోహన్, తుర్పాటి సునీల్, పర్థం రాజు, పర్థం అనీల్, తుర్పాటి అరవింద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## సాన్విలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాల ఐఐటి డిఫెన్స్ అకాడమీ లో 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపక బృందం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ %ు% డైరెక్టర్ సిరిపురం ప్రసాద్ కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునిందర్ ,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## అయిదు లక్షల ప్రమాద భీమా కల్పించడం హర్షణీయం

**- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆటో డ్రైవర్స్, హొమ్ గార్డ్స్, వర్కింగ్ జర్నలిస్ట్స్, గిగ్, ప్లాట్ ఫారం కార్మికులకు అయిదు లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించడం హర్షణీయమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. సామాజిక భద్రతా పథకం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పథకం అమలుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు, హొమ్ గార్డ్స్, ప్లాటుఫారం వర్కర్స్ కు సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్యాల సుజిత్ కుమార్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను, అసంఘటిత కార్మికులకు ఎల్లపుడూ అండగా నిలిచేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఈ పథకం అమలుచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు పులి అంజనేయులు, కంకణాల అనిల్, మెతుకు కాంతయ్య, శ్యామ్ సుందర్, ధన్నా సింగ్, పొన్నం మధు, పోరండ్ల రమేష్, విద్యాసాగర్, జ్యోతి రెడ్డి, ప్రసాద్, జీవన్, గంగుల దిలీప్, జేరిపోతుల వాసు, భరత్, అనిల్ గౌడ్ తదుతరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కృష్ణమోహన్ రావు

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని 6 వ అంతస్తులో నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆపదలో అండగా రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పోతుల నర్సయ్య హుటహుటిన వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి తక్షణ సహాయం నిమిత్తం 2000 రూపాయలను అతని కుమారుడు పోచయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట ఎంపిటిసి లక్ష్మీ – భూమయ్య, వార్డ్ మెంబర్ మాడ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పోతుల సురేష్, మండల వికలాంగుల సంక్షేమ అధ్యక్షుడు పైడిమల్ల శ్రీనివాస్, సదయ్య, రవి తదితరులు ఉన్నారు.

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక శివాలయంలో అయ్యప్ప స్వాములు గురు స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు అందజేశారు. అయ్యప్ప స్వాములు శబరికి తరలి వెళ్తుండగా గ్రామ ప్రజలు సాగనంపారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి అయ్యప్ప స్వాములు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి సూర్య ప్రకాష్, గురు స్వామి నారాయణ, గురు స్వామి శ్రీనివాస్, గురు స్వామి రమేష్ తదితర అయ్యప్ప భక్తులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి 18 మెట్ల పడిపూజ మహోత్సవం

**సూర్య, శంకరపట్నం**

మండల కేంద్రంలోని గణేష్ రైస్ మిల్ ఆవరణలో వైభవంగా తనుకు ప్రభాకర్–నాగమణి అయ్యప్ప స్వామి 18 మెట్ల పడి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికి, మండలంలోని వ్యాపారవేత్తలు, వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి పోలోజు సుమన్ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు 500 మంది పైగా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హర హర సుతుడు అయ్యప్ప స్వామి కీ వేదం మంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోల పాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది, అనంతరం స్వాములకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తనుకు తిరుపతి, తనుకు ఓంకారం సత్యనారాయణ, తనుకు కుమారస్వామి, గాజుల శ్రీనివాస్, సురేష్, అభిలాష్, మండలంలోని రైస్ మిల్లు ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులను కలిసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

నూతన సంవత్సరంను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సోమవారం వారి వారి చాంబర్లలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వైభవంగా అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్ర



ధర్మారంలో అయోధ్య రాముని అక్షింతల శోభాయాత్రలో గ్రామస్తులు

**సూర్యకోనరావుపేట**

అయోధ్య రాముని తలంబ్రాలు సోమవారం కోనరావుపేట మండలంలోని ధర్మారం,సుద్దాల,కనగర్తి గ్రామాలకు చేరుకున్నాయి. ధర్మారంలో గ్రామస్తుల, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతలను మార్కండేయ ఆలయం నుండి శోభాయాత్ర నిర్వహించారు.భక్తులు కొబ్బరి కాయలను కొట్టి స్వామివారికి పూజలు చేశారు. ఇంటింటికి రామయ్య అక్షింతలను అందజేయనున్నట్లు అయోధ్య రామ మందిరం తీర్థక్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ,ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ,అగ్రహారం ఆలయ డైరెక్టర్ సిద్దంశెట్టి శ్రీనివాస్,నాయకులు జగిడి బాపురెడ్డి,అసరి రాజు,గంగుల ఎల్లయ్య, బొడ్డు చంద్రయ్య, కొమ్ము ఎల్లయ్య,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్యకోనరావుపేట**

ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీముల అమలు కట్టుబడి ఉంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, నాయిని ప్రభాకర్ రెడ్డి, బైరగోని నందు గౌడ్, పాస్టర్ స్వామిదాసు, సురేష్, విజయ్, సంజీవ్, సుధాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య వెల్గటూర్**

మండలంలోని స్తంభం పెల్లి గ్రామానికి చెందిన భూ పెల్లి పోచమ్మ(64) అనే వృద్దురాలు అనారోగ్యంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్వేత తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. పోచమ్మ కొన్ని రోజుల నుంచి గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నది. ఈ క్రమంలో పోచమ్మ రెండు రోజులకు ఒక్క సారి కరీంనగర్ లోని ఆసుపత్రికి వెళ్లి కిమియా థెరపీ చికిత్సచేయించుకుంటుంది.అయితే గత నాలుగు రోజులుగా వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో జీవితం పై విరక్తి చెంది రేకుల షెడ్డు లోని ఇనుప పైపుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. పోచమ్మ భర్త భూపెల్లి గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ రక్షణకు ప్రాధాన్యమిస్తాం

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల**

సీనియర్ సిటిజన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యమిస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు 2024 నూతన సంవత్సరం సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తమ అస్సోసియేషన్ తరపున తెలిపారు.సీనియర్ సిటిజన్స్ చట్టం అవగాహన దర్శినులను ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ



వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, వేధింపులకు, నిరాదరణకు గురిచేసిన వారు వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులే నన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు సీనియర్ సిటిజన్లపై వేధింపులు, రక్షణ సమస్యలు వచ్చినా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు పోలీసు శాఖ పరంగా వెంటనే తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఎం.డి.ఎక్బాల్, నారాయణ,దేవేందర్ రావు,సతీష్ రాజ్,,సత్యనారాయణ ,కొండాపూర్ యాకూబ్,,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆదర్శ పురుషుడు అయోధ్య రాముడు

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

శ్రీరామచంద్రుడు ఆదర్శ పురుషుడని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు రాముడి అక్షింతల వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక అష్టలక్ష్మి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అక్షింతల వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని భవ్య మందిరం నిర్మాణం పూర్తి చేసుకొని ఈనెల 22న ప్రాణ ప్రతిష్ట జరగనున్న సందర్భంగా హిందూ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ ఢీకొని మహిళ మృతి

**సూర్య జగిత్యాల అర్బన్:**



ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న దుర్ఘటనలో మహిళ దుర్మరణం పాలయ్యారు. జగిత్యాల కు చెందిన సామ సుజాత రెడ్డి నూతన సంవత్సర సందర్భం గా పొలాస గ్రామం లో గల ప్రసిద్ధి పొందిన పొలస్తేశ్వర ఆలయం కు వెళ్లి దర్శించుకుని వచ్చే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. నేషనల్ హై వే పై పొలాస నుండి జగిత్యాల కు వస్తుండగా పొలాస శివారు రోడ్డు క్రాసింగ్ వద్ద ఆర్ టి సి బస్సు టీఎస్ 21 టి 5006 నెంబర్ కలది అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం నడుపుతున్న సుజాత రెడ్డి ని ఢీ కొనడం తో ఆమె రోడ్డుపై పడిపోయింది. స్థానికులు జగిత్యాల సివిల్ ఆసుపత్రికి 108 వాహనంలో తీసుకువచ్చినప్పటికి సుజాత రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు.విషయం తెలిసిన ఎం ఎల్ సి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ లు ,ఆస్పత్రి ఆర్ ఎం ఓ శశికాంత్ రెడ్డి , మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## క్రైస్తవ సోదరుల మౌలిక సదుపాయాల కోసం విరాళం వితరణ

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని వెంకట్ రావుపేట్ గ్రామంలో సోమవారం రోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ విభాగం ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి క్రైస్తవ సోదరుల మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్చి నిర్మాణం చేపడుతుండగా తన వంతు సహాయంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి 5000లారుపాయలు క్రైస్తవ సోదరులకు అందించారు.ఈ సందర్భంగా నరేష్ రెడ్డి క్రైస్తవ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశాడు.అనంతరం చర్చి సోదరులు నరేష్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చర్చి సోదరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మాసం 29న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేని కుటుంబాలు ఈ నెల 6వతేది ప్రజా పాలన కార్యక్రమం ముగింపు వరకు స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రజా పాలన 6గ్యారంటీ ల దరఖాస్తులు స్వీకరిస్తామని మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్ సోమవారం రోజు తెలిపారు.

## ఆనంద నిలయంలో నూతన సంవత్సర వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఆనందనిలయం లో సోమవారం రోజున చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలను కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో మీ చదువులలో రాణించి ఉజ్వల భవిషత్తుకు మార్గ దర్శకత్వం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ షబాన తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన కార్యాలయాన్ని ప్రారంభించిన విప్ అడ్లూరి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని పెగడపల్లి మండలంలోని బతక పల్లి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచులు వివిధ శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరులో శ్రీ రాజారాజేశ్వర మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మామిడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చుక్క తిరుపతి, క్యాషియర్ గంద్ర రవి, కార్యవర్గ సభ్యులుగా దైవశెట్టి, ధనంతిరుపతిలు ఎన్నికయ్యారు

## ఉమామహేశ్వర ఆలయంలో అన్నదానం

**సూర్య మల్లాపూర్**

మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో గల అతిపురాతనమైన ఉమామహేశ్వరుడి ఆలయంలో ప్రతీ నెల మొదటి సోమవారం నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన బద్దం శ్రీనివాస్ రెడ్డి వనిత దంపతులు ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నూతన సంవత్సరం 2024 సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒరవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తి స్థాయి కార్య నిబద్ధతను ప్రదర్శించుటకు ఎంతో దోహద పడిందనీ ఈ నూతన సంవత్సరం కూడా జిల్లా పోలీస్ సిబ్బంది అదే శైలిలో వారి వారి విధులను నిర్వర్తిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించి, బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. కొత్త సంవత్సరపు సందర్భంగా జిల్లా పోలీస్ యొక్క అన్ని విభాగాలలో అన్ని స్థాయిలలో అదికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడలో కృషి చేసిన అదికారులను ,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది జిల్లా ఎస్పీ కి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు భీమ్ రావు ,జనార్దన్ రెడ్డి ,డీఎస్పీలు రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, వెంకట స్వామి, సురేష్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, జనిమీయ, రామక్రిష్ణ, వేణు సీఐ లు, ఎస్సైలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో ఘనంగా అయోధ్య రామయ్య అక్షింతల ఎదుర్కోలు.

**సూర్య,రాయికల్**

అయోధ్య తీర్థ క్షేత్ర సమితి ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను మండలంలోని ఇటిక్యాల,వీరాపూర్,కట్కాపూర్ గ్రామాల్లో ప్రజలు ఘనంగా ఎదుర్కోలు నిర్వహించారు.ఆయా గ్రామాల్లో పలు వీధుల గుండా హనుమాన్ మందిరం వరకు ఘనంగా డిజే చప్పుల్లు, మంగళవాయిద్యాలతో, మహిళా మూర్తుల మంగళహారతులతో జై శ్రీరామ్ నినాదాలతో శ్రీరామ తీర్థ క్షేత్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎదుర్కొన్నారు.ఆలయంలో శ్రీరామ జయ రామ జయజయ రామ నామ మంత్రాన్ని జపించి హనుమాన్ చాలీసా పారాయణము చేసారు.ఈ సందర్భంగా శ్రీ రామ తీర్థ క్షేత్ర సమితి వారు మాట్లాడుతూ 1990 అక్టోబర్ లో, 1992 డిసెంబరు లో అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి వేలాది మంది కరసేవ చేసారని, 500 సంవత్సరా లుగా శ్రీరామ మందిర నిర్మాణానికై వేలాది రామభక్తులు, కరసేవకులు ప్రాణత్యాగం చేసారని,ఏళ్ళ తరబడి, నెలల తరబడి జైలు జీవితం గడిపారని అన్నారు.ఎనలేని పోరాటాలు చేసారని వారందరి త్యాగల ఫలితమని ఈ భవ్యదివ్య మందిర నిర్మాణమని అన్నారు.500 యాబై సంవత్సరాలకు పైగా నానుతూ వస్తున్న సమస్య సుప్రీం కోర్టు ద్వారా పరిష్కారమై హిందువుల కల సాకారమవుతున్న తరుణం వర్ణింపరానిదని,ఈ భవ్యమైన పండుగ ప్రస్తుతం మన కళ్ళముందర సాకారం కావడం సనాతన ధర్మ విజయమని,ఇది మన కళ్ళతో చూడటం ఎన్నో జన్మల పుణ్యఫల మని అన్నారు. అనంతరం దేవుడి తీర్థ తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులు తరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సామల లావణ్య వేణు రాధ ఆదిరెడ్డి,నీలి చిన్న మల్లయ్య,ముద్దసాని రాజమౌళి,వీడిసి అధ్యక్షులు కంటే విష్ణు, మాజీ ప్రజాప్రతినిధులు నీరటి శ్రీనివాస్ నారాయణ గౌడ్ గంగారెడ్డి, మురళి, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ప్రజలు, శ్రీరామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులు

## -కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



సూర్య జగిత్యాల

సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులని జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ను కలిసి 2024 నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర భంగా సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అస్సోసి యేషన్ ల 2024 క్యాలెండర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు అందిస్తున్న సేవలను అభినందించారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,వయో వృద్ధుల అప్పిలేట్ చైర్మన్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి ట్రిబ్యునల్ చైర్మన్ లు నర్సింహ మూర్తి,సోమ రాజేశ్వర్,దూలం మధులు సీనియర్ సిటీజేన్స్ కేసుల పరిష్కారం లో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచినందుకు అభినందనలు తమ అస్సోసియేషన్ తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,,సీనియర్ సీటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,,ఎం.డి. యాకూబ్, నాయకులు ప్రకాష్ రావు, ,పి.ఆశోక్ రావు,దేవేందర్ రావు, ఎం.డి.ఎక్బాల్,, కరుణ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిఎంలు

సూర్య, సెంటినరీ కాలనీ

సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా జీ ఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు,ఏపి ఏ జీఎం కె.వెంకటేశ్వర్లు లు కేక్ ను కట్ చేసి జీ ఎం కార్యాలయ అధికారులకు,ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## అయోధ్య పవిత్ర అక్షింతల శోభాయాత్ర

సూర్య వీర్ణపల్లి

వీర్ణపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామంలో అయోధ్య శ్రీరాముని పూజిత పవిత్ర అక్షింతలు మద్ది మల్ల ఆలయ కమిటీ చైర్మన్ కడవ లక్ష్మీరాజం ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి తెచ్చిన అక్షింతలకు శ్రీ రాముని ఉత్సహా విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు చందనపు విట్టల్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలశాన్ని ఊరి వీధుల గుండా ఊరేగింపుగా అంగరంగ వైభవంగా తీసుకెళ్లారు. అదేవిధంగా శ్రీ సీతారామాంజ నేయస్వామి ఉత్సహా విగ్రహాన్ని పల్లకీలో భక్తులు మోశారు. భక్తి పాటలతో భక్తులు నృత్యాలు చేస్తూ ఊరేగించారు ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆలయ కమిటీ చైర్మన్ కడప లక్ష్మీరాజం మాట్లాడుతూ జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని భక్తులు ఈ అక్షింతలను పూజా మందిరంలో ఏర్పాటు చేసుకుంటారని ఆయన తెలిపారు. పూజారి, ఆలయ కమిటీ అనంతర "తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్ ,ప్యాట్ల రవి ,కడప సతీష్, ఇస్కిల్ల సతీష్, జజ్జర నాగరాజు, కడవ రాజు, ప్యాట్ల మల్లయ్య, ఇస్కిల్ల గంగయ్య, కడవ దుర్గయ్య, జజ్జర పెద్దిరాజు ,వీర వేణి వెంకటి ,గర్నపల్లి లక్ష్మణ్, గుంటి దేవయ్య, ఇస్కిల్ల ఐలయ్య ,కొండ నారాయణ, దయ్యాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 3న కట్కాపూర్ కు కేంద్ర బృందం రాఖా.

### జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్ శ్రీనివాస్ వెల్లడి

సూర్య, రాయికల్

రాయికల్ మండలంలోని కట్కాపూర్ పల్లె దవాఖానను ఈనెల 3న కేంద్ర బృందం పరిశీలిస్తుందని జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాల పరిశీలన (ఎన్ క్వాస్) లో భాగంగా కేంద్ర బృందం పరిశీలించి,ఏడు విభాగంలో అందుతున్న సేవలను,రికార్డులను పరిశీలిస్తారు అని,ఆయా విభాగంలో ఉన్నత మార్కులు సాధిస్తే ఏటా మూడేళ్లపాటు నిధులు మంజూరు చేస్తారని ఆయన అన్నారు.జాతీయ గుర్తింపు పొందడానికి పల్లె దవాఖానను సిద్ధం చేశారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును హైదరాబాదులో పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## కొడిమ్యాలలో అయోధ్య శ్రీరామ అక్షింతలతో ఘనంగా శోభాయాత్ర

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోనీ సీతరామాలయం ప్రతిరోజు పూజలు జరిపిన అక్షింతలు అయోధ్య నుండి వచ్చిన రాముని చిత్రపటం మరియు అక్షింతలతో గడప గడపకు పంపిణీ కార్యక్రమం స్వయం సేవకులు ప్రారంభించారు మొదట గ్రామంలోని కర సేవకులకు మరియు గ్రామంలోని అర్చకులకు శ్రీరాముని అక్షింతలు చిత్రపటం అందించి అనంతరం ఘనంగా పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో శోబాయత్ర నిర్వహించి ఇంటింటికీ శ్రీరాముని అక్షింతలు మరియు చిత్రపటం అందిస్తూ బస్టాండ్ నుండి వెంకటేశ్వర ఆలయం,అంగడి బజార్ మీదుగా మహిళలు మంగళ హారతులతో,గ్రామంలోని విద్యార్థులు కోలాటం చేస్తూ అయోధ్య శ్రీరామ అక్షింతలు శ్రీరాముని చిత్రపటం పంపిణీ ఊరేగింపు జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలు భారీ ఎత్తున మంగళహారతులతో పాల్గొన్నారు, ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ స్వయం సేవకులు గ్రామ ప్రజలు యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందుంటా

### - జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

సూర్యకోనరావుపేట



ప్రజా సేవలో ముందుంటూ, అన్ని వర్గాల సంక్షేమ కోసం నిత్యం కృషీ చేస్తానని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చిలో న్యూ ఇయర్ వేడుకల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలన్నీ అమలు చేశామని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా సేవలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చల్మెడ అన్నారు. ఈ సందర్భంగా జడ్పీ నిధులనుండి మంజూరైన రూ.6లక్షల నిధులతో చర్చిలో టాయిలెట్స్, బాత్రూమ్ ల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా పాస్టర్లు సోమయ్య, జయలక్ష్మీ లు జడ్పీ చైర్ పర్సన్ అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,నాయకులు ప్రవీణ్, ప్రతాపరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సావిత్రి భాయి పూలే అవార్డ్ మహిళా సేవ విభాగంలో డాక్టర్ శరణ్య ఎంపిక

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సావిత్రి భాయి పూలే అవార్డ్ మహిళా సేవ విభాగంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ఎంపిక అవడం జరిగింది. ఈ అవార్డ్ ను జనవరి-03వ తేదీన హైదరాబాద్ లోనీ రవీంద్ర భారతి లో డాక్టర్ శరణ్య కి అందచేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి అవార్డ్ కల్వచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ శరణ్య కి రావడం చాలా సంతోషం మరియు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని , కల్వచర్ల గ్రామానికి మంచి పేరు తేవాలని సర్పంచ్ గంట పద్మవెంకటరమణరెడ్డి కోరారు.

## గుడేటీ కాపు సంఘం అధ్యక్షుడు గా బద్దం లక్ష్మారెడ్డి

సూర్య - కథలాపూర్





మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామ గుడేటి కాపు సంఘం అధ్యక్షుడు గా బద్దం లక్ష్మారెడ్డి, నా ఉపాధ్యక్షుడుగా క్యాత%శీ% చిన్నా రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కుల సంఘ సభ్యులు సమావేశమై ఎన్నికలను నిర్వహించుకుని కార్యవర్గ సభ్యులు గా కొమ్ముల ప్రవీణ్, మిట్టపల్లి తిరుపతి రెడ్డి,మిట్టపల్లి లక్ష్మారెడ్డి లను నియమించుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదికి పుష్ప గుచ్ఛం అందించిన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు

సూర్య - కథలాపూర్

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను సోమవారం మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు,పోతారం ఎంపిటిసి పులి శిరిష- హరి ప్రసాద్ పుష్ప గుచ్ఛం అందించారు. వేములవాడ లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి హరి ప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.



# నూతన సంవత్సర వేడుకలతో కిటకిటలడిన దేవాలయాలు





**సూర్య సిరిసిల్ల టౌన్**

కొంగత్త ఆశలతో విచ్చేసిన నూతన సంవత్సరంలో అన్ని శుభాలే కలగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ముక్కోటి దేవతలను వేడుకున్నారు. 2024 కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సాయిబాబా దేవాలయం, అయ్యప్ప దేవాలయం, విశ్వనాథుల దేవాలయలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ వ్యాప్తంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అదేవిధంగా స్థానిక తొమ్మిదవ వార్డులో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యా నిలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి నూతన సంవత్సర వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంతో చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హజరై క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యేసు ప్రభు దీవెనలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన గెలుపుకోసం చర్చ్ ప్రార్థనలు చేసిన పాస్టర్లకు, క్రైస్తవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు భాగంగా ఆరు గ్యారంటీల అమలుకే ఈ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన నంద్యాడపు బుచ్చిమల్లయ్య గుండెపోటుతో, గడ్డం రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను నాయకులతో కలిసి ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, గుగ్గిల వెంకటేష్, పూదరి మహిపాల్ ,గంధం మనోజ్, ఇప్ప మహేష్, తర్రె లింగంలతో పాటు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించరు. శ్రీ రాజ రాజేశ్వర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముదం కమలాకర్, సర్పంచ్ చిందము రమేష్ ,ఉపసర్పంచ్ చేపురి వరలక్ష్మి కనకయ్య కేక్ కట్ చేసి సంఘ సభ్యులకు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2024 లో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## కొత్త ఏడాదిలో చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాము..

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

గత ఏడాదిలో జరిగిన చేదు జ్ఞాపకాలను వదిలిపెట్టి కొత్త ఏడాదిలో కొంగోత్త ఆశలతో చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాం మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురనగర్ శుభమస్తు ఫంక్షన్ హాల్ లో సోమవారం నియోజకవర్గ ప్రజలు కలిసిన సందర్భంగా నా యొక్క కోరిక మేరకు శాలువాలు, బొకేలు కాకుండా పేద విద్యార్థుల అవసరాలను తీర్చడానికి వీలుగా నోటు పుస్తకాలను తీసుకువచ్చి బహుమతిగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సత్యం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజస్థాన్లో జగ్గారావుపల్లి వాసి ..ఆర్మీ జవాన్ మృతి

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామం చెందిన సిఐఎస్ఎఫ్ సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్ లో విధులు నిర్వహిస్తున్న చాడా శివకుమార్ (23) ప్రమాదవశాత్తు కింద పడడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. స్థానికులు బంధువులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శివకుమార్ రెండేళ్ల క్రితం సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం పొందాడు. రాజస్థాన్ లోని ఢిల్లీలో 16 వ బెటాలియన్ లో డాక్యుమెంటరీ సెక్యూరిటీ గా విదులు నిర్వహిస్తున్నాడు .2023 లో దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ పండుగ అనంతరం తిరిగి విధులకు వెళ్లాడు ఇటీవల తెలంగాణలో నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల్లో అర్హత సాధించినప్పటికీ శిక్షణ కు సమయం ఉండడంతో తిరిగి విధులకు వెళ్లాడు. డిసెంబర్ 16 2023న ప్రమాద వశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన అధికారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు కోమాలోకి వెళ్లడంతో చికిత్స పొందు శివకుమార్ సోమవారం మృతి చెందినట్లు అక్కడి అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శివకుమార్ తండ్రి గోపాల్ రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందిన భాగ్యమా తల్లి గృహిణి శివకుమార్ అన్న గంగారెడ్డి సిరిసిల్లలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు శివకుమార్ మృతితో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.




## పెరక సంఘ నూతన అధ్యక్షులుగా నల్లపు దివాకర్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ పురగిరి క్షత్రియపెరుక సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజునసంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘ అధ్యక్షులుగా నల్లపు దివాకరు ఉపాధ్యక్షులుగా ఏరువా మారుతి కోశాధికారిగా ఏరువ దేవరాజు కార్యదర్శిగా కోట అనిల్ సంయుక్త కార్యదర్శిగా బెంగాల్ చంద్రయ్య సలహాదారులుగా బుర్రి తిరుపతి నువ్వు ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నల్లపు దివాకర్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏరువ తిరుపతి నల్ల ప్రభాకర్ ఏరువా నరేష్ బుర్రి గణేష్ గడి కొప్పుల రవి చింతకుంట భీమరాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలోని చర్చిలో నిర్వహించి న నూతన సంవత్సర వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన గెలుపు కోసం చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఫాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ యేసు ప్రభువు దీవెనలు ప్రజాలందరిపై ఉండాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో చందుర్తి జేడీపీటీసీ నాగం కుమార్ మాజీ జడ్పీటీసీ పొద్దుపొదుపు లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఎనగల్ సర్పంచ్ లింగంపల్లి సత్యం నాయకులు గొట్టే ప్రభాకర్ పులి సత్యం దారం రామ చంద్రం దెబ్బటి వెంకటేష్ క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి బషీర్

**సూర్య ఎండపల్లి**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు ప్రస్తుత ఎంపీటీసీ సభ్యులు సోమవారం ఎండి రజియా బషీర్ గ్రామస్తుల మధ్య బంధువుల మధ్య అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు మరియు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు బంధువులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు రైతులు యువకులు అందరూ ఈ కొత్త సంవత్సరంలోనైనా ప్రజలందరూ హాయిగా వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని సంక్షేమమే మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో,తోడేటి బల్ లింగు, కుసుమ రాజు, గాజుల విజయ్, రవి, మంతెన నర్సయ్య, అనిల్, దేవి రవీందర్, వెంకట్ రెడ్డ, రమణ రెడ్డి, జాడి రాజేశం, మంతెన లక్ష్మన్ బురగడ్డ శ్రీనివాస్ ,మహేష్ కాల్వ మల్లేశం,మంతెన చందు,నరేష్ స్వామి, అంజాద్ ప్రశాంత్, శ్యామల రవి తోడేటి రాజేశం, అజయ్, తిరుపతి,సంతోష్ రఘు,సంధ్య మౌనిక లక్ష్మి రజిత మంతెన చిలకమ్మ,అశోక్ అప్సర్,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముడి స్ఫూర్తితోనే రాజ్యాంగ రూపకల్పన

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

శ్రీరాముడి ఆదర్శవంతమైన పాలన స్ఫూర్తితోనే రాజ్యాంగం రూపొందించబడ్డదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు పాల్గొన్నారు. విద్యానగర్ శ్రీ రామాలయంలో పూజల అనంతరం అయోధ్య నుండి వచ్చిన అక్షింతల కలశాలను భక్తిశ్రద్ధలతో తల పైన పెట్టుకుని వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు ఆదర్శ పురుషుడని,



ప్రజారంజక పాలకుడని తెలిపారు. తండ్రి మాటను జవదాటని ఆదర్శమూర్తి అని కొనియాడారు.తన రాజ్యంలో ఒక సామాన్య వ్యక్తి మాటకు కూడా విలువ ఇచ్చి భార్యను అడవులకు పంపాడని, ఇది తన ఆత్మను రెండుగా చీల్చడమేనని అన్నారు. శ్రీరాముని ఆదర్శవంతమైన జీవితం నేటి సమాజానికి ఎంతో అవసరమని శ్రీరాముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అయోధ్య శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22న జరగనున్న సందర్భంగా హిందూ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్, ఎస్పి సుబ్రహ్మణ్యం, డాక్టర్ వెంకట్రాజిరెడ్డి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, జిడిగే పురుషోత్తం, సురేందర్,అశోక్ రావు, పద్మాకర్, ఏ సి ఎస్ రాజు, అరవ లక్ష్మి, రామ్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్‌లు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సోమవారం ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్ ఏ ఈ ఓ బుద్ధి శ్రీనివాస్ సూపరింటెండెంట్ సునీల్ ఎస్సై కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఈ.డి.కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డా.బి.ఆర్ అంబేద్కర్ బస్టాండ్ కరీంనగర్ ఆవరణలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం లో నూతన సంవత్సర సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్,ఆర్టీసీ డి .రీజినల్ మేనేజర్స్ %బా% భూపతి రెడ్డి (ఆపరేషన్ ), సత్యనారాయణ (మెకానిక్ ),చంద్రయ్య (పర్సనల్ ఆఫీసర్ ), వెంకటేశ్వలు (అకౌంట్స్ ఆఫీసర్ బస్సు స్టాండ్ ఎటిఎం రజినికృష్ణ, కరీంనగర్ 1, 2 డిపో మేనేజర్స్ మల్లేశం,మల్లయ్య, ఏటిఏం కార్గో సదాశివ, బస్ స్టాండ్ అసిస్టెంట్ మేనేజర్ అంజయ్య, ఈడి కార్యాలము సూపర్వైజర్ సిబ్బంది నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసినారు. నూతన సంవత్సరం సందర్భంగా పుష్ప గుచ్చులు ఇచ్చిన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహా లక్ష్మి స్కీం గురించి తగు సూచనలు ,సలహాలు ఇచ్చినారు.





# కేసీఆర్ నాయకత్వాన అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపాం

## - మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పద్నాలుగేళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది, కోట్లాది తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగావా నిలపడం జరిగిందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి నెర్రెలు భారిన నేలలకు గోదావరి జలాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.2014కు ముందు తెలంగాణ లో 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉండేవి.. వాటిని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 25వేల మెగావాట్లకు పెంచడం జరిగిందన్నారు.ఐటీ పరిశ్రమతో పాటు పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు.నూతన ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతారని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పొన్నం అనీల్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ రెడ్డి, కొడిమ్యాల ఎంపీపీ స్వర్ణలత,పీఏసిఎస్ చైర్మన్ రాజనర్సింగరావు, బీఆర్ఎస్ పార్టీ బోయినపల్లి మండల అధ్యక్షుడు కొండయ్య, గజ్జెల దేవరాజు, మల్లెంకి శ్రీనివాస్, చుక్క శ్రీనివాస్,సాయికృష్ణ మహిళ బీఆర్ఎస్ నాయకురాళ్లు గందే కల్పన, ఎస్.వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ , మెజిస్ట్రేట్ పామేలా సత్పతికి క్యాంపు కార్యాలయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటివైపు పయనింపు చేసి ఘనవిజయాలను సాధించి సమాజంలో అగ్రగామిగా నిలిచి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తు న్నదని, ప్రభుత్వం వారు ప్రవేశపెడు తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో కరీంనగర్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కరీంనగర్ ప్రజలందరికి నూతన సంవత్సర శు భకాంక్షలు తెలియజేశారు.



# నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని విధులు నిర్వహించండి

## -పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి

**సూర్య-గోదావరిఖని:**

నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని విధులు నిర్వహించాలని, ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందేలా పనిచేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి సూచించారు. ఈ మేరకు సోమవారం నూతన సంవత్సరం-2024 సందర్భంగా ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను తీసుకురావడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం జరిగిందని వివరించారు. లా అండ్ ఆర్డర్ లో పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించడం ద్వారా ప్రజలతో వారికి మంచి సంబంధాలు కలిగి కలిగి ఉంటాయని చెప్పుకొచ్చారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువ అయ్యే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ నూతన సంవత్సరం లో కూడా అదేశైలిలో అధికారులు, సిబ్బంది కుటుంబ పరంగా, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. ఒత్తిడితో విధులు నిర్వహించడం ద్వారా అనారోగ్య సమస్యలు నిత్యం వెంటాడుతాయని, ఆరోగ్యం విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించడంలో కృషి చేసిన అధికారులను సిపి ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్ లు అందించారు. అదేవిధంగా రాబోవు ఎన్నికలకు కూడా అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల డిసిపి సుధీర్ కేకెన్, ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ హుల్ హక్, ఏసీపీలు తులా శ్రీనివా సరావు, ఎడ్ల మహేష్, తిరుపతిరెడ్డి, సదయ్య, మోహన్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసిపి లు మల్లికార్జున్ సుందర్ రావు తోపాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని సీఐ లు, ఎస్సైలు, సిసి మనోజ్ కుమార్, కమిషనరేట్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

